

# బుడ్డి

గోవిందరాజు సీతాదేవి

"కోడి కొక్కొరోకో అమమ!"

"మేక మే మే అమమ."

"కప్ప బెకబెక మమమ."

"ఏనుగు... ఏనుగూ... ఏమమవో మరిచిపోయానే ... తాతయ్యా... ఓ తాతయ్యా... ఏనుగు ఏమమనూ?" కథ రాస్తున్న కలం ఆగిపోవడంతో బుడ్డి తాతయ్యని సలహా అడిగాడు.

"రామకోటి రాసుకుంటున్నాను, అల్లరి చేయకండి" అని అప్పటికి అరడజను సార్లు కోపం చేసిన తాతయ్య ఎందుకో కోపం లేకుండానే శాంతంగా జవాబిచ్చాడు ఇలా:

"అడవిలో ఉండే ఏనుగు ఏమంటే ఇప్పుడు నీ కెందుకురా!"

"కావాలి, తాతయ్యా." గారాబం పోయాడు బుడ్డి.

"ఏనుగు భోంకరించునురా, బుడ్డీ! నే చెపుతున్నాగా— రాయి."

నాయనమ్మ అయిన సోమిదేవి తులసి పూజ చేస్తూనే చెప్పింది.

"నీ బొందే! ఏనుగు భోంకరించును కాదు— ఘీంకరించును."

తాతయ్య కళ్లజోడు సవరించుకుంటూ భార్యవైపు చూడకుండానే అన్నాడు:

"నా మాటకీ, మీ మాటకీ ఏమంత వ్యత్యాసం ఉంది గనకా మీ రంత ఈసడించడానికి! అయినా నే నంటే ఏనాడు గౌరవం ఉండేడిసిందిలే..." సణుక్కుంటూనే వెళ్లిపోయింది వంటింట్లోకి.

తాతయ్యకి రాసే రామకోటిమీద మనసు నిలవలే. మనమడిని ఎగా దిగా చూస్తూ అన్నాడు:

"ఇంతకీ ఏనుగు ఘీంకరిస్తూందో, భోంకరిస్తూందో తెలియకుండానే పదో తరగతి ఎలా పాసైనావురా!"

"ఆ ఏ మూడో క్లాసులోనో చదివానే అనుకో! ఇంకా గుర్తు ఏం ఉంటుంది? అదంతా సరేగానీ, తాతయ్యా, నే నో కథ రాశాను. చదువుతాను వినవూ?"

"ఏమిటీ! ఓ వైపు పరీక్షలు వచ్చి పడుతూంటే చదువు మాని కథలు రాస్తున్నావా! కథలు. ఒరే, పదో క్లాసు చదివిన బుడ్డివెధవ్వి — నీ వేం కథలు రాస్తావురా? నోరు మూసుకుని చదువుకో. అసలు కథలూ, కావ్యాలూ రాయా లంటే మాటలా? తెలుగులో ఎన్నెన్నో మహాకావ్యాలు ఉన్నాయి. అవన్నీ చదివి బాగా అర్థం చేసుకుని, వ్యాకరణం ఒంట పట్టించుకుని. . . ఛందస్సు అంటే ఏమిటో— ఇలా ఇంకా ఎన్నెన్నో విషయాలు క్షుణ్ణంగా తెలుసుకుని ఆ తరవాత కథలూ కాకరకాయలూ రాయడానికి ప్రయత్నిద్దువుగాని. నోరు మూసుకుని శ్రద్ధగా చదువుకో పో. . . లోపలకి. పాఠం పుస్తకం తీసుకో!"

బుడ్డి కళ్లలో నీళ్లు సుళ్లు తిరిగాయి. వంట ఇంట్లో ఉన్న సోమిదేవమ్మకి కడుపు తరుక్కుపోయింది. ఆవిడ ఏ కష్టాన్నన్నా భరించగలదు గానీ, ఒక్కగాను ఒక్క కొడుకు శ్యామలరావు ... అతని ఏకైక పుత్రుడు బుడ్డి (శ్యామ్‌ప్రసాద్) దుఃఖం చూడలేదు ఆవిడ.

'భోజనానికి లేవండి' అని భర్తని పిలవాలని వచ్చినా ఆ మాట మరిచిపోయి భర్తతో తగూకి దిగింది.

"చంటివెధవ ఓ కథ రాస్తా అంటూ ఉబలాట పడితే అంతలా వాడిని నిరుత్సాహపర్చాలా! అలాగే రాయరా, నాయనా, అంటూ ఒక్క మాట అంటే సరిపోలే!"


# ఫ్లోరైడ్ పిప్పిపళ్ళు రాకుండా కాపాడుతుంది కనీసం 50 ఏళ్ళ వయసు వరకూ

(గ్రాన్ట్ మరియు ఎల్ హాక్ 1951లో చేసిన అధ్యయనము— 'సైంటిఫిక్ ఆర్టికల్స్' పేజి 305, 'యానల్స్ ఆఫ్ ది రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇంగ్లండ్, నవంబర్ 1969. వాల్యూమ్ 45/నం. 5 నుంచి)

## అందుకే బినాకా వారు తయారు చేసే టూత్‌పేస్ట్‌లో ఫ్లోరైడ్ ఉంటుంది

ఎందువల్లనంటే బినాకా ఫ్లోరైడ్‌లో గల సోడియమ్-మోనో-ఫ్లోరో-ఫాస్ఫేట్ (ఎస్ఎమ్ఎఫ్‌పి) వలన దంత రక్షణే గాక, పిప్పి పళ్ళను ఏర్పడకుండా చేస్తుంది: పంటి ఎనామిల్ గట్టిపరుస్తుంది. నోటిలో తయారయ్యే ఏసిడ్ తయారు కాకుండా చేస్తుంది. దంతక్షయాన్ని అరికట్టుతుంది.
బినాకా ఫ్లోరైడ్ వాడకానికి ఉంచైన కారణాలు ఇవన్నీ.
రోగ నివారణకన్నా అరికట్టటం మేలని నమ్మే టూత్ పేస్ట్ ఇది.




CIBA Cosmetics

బినాకా ఫ్లోరైడ్‌తో దంతక్షయాన్నుంచి, బాధించే పిప్పి పళ్ళు నుంచి మూడు రకాలుగా రక్షణ లభిస్తుంది.

CF. 31 71

సాగదీస్తూ అంది సోమిదేవమ్మ.

"మామ్మా, మన బుడ్డి వాళ్ల కాలేజీ మాగజైన్‌లో నాలుగు కథలు రాసి విజయ్, అజయ్, చక్రవర్తి, శ్రీధర్ అంటూ నాలుగు పేర్లు పెట్టి పంపాడు."

అప్పుడే ట్యూషన్ నించి వచ్చిన తమ్ముడి రహస్యం బట్టబయలు చేసేసింది.

"చేస్తే చేశానులే. నీ కథలు ఒక్కటే అచ్చుకాక విన్నే వెతుక్కుంటూ తిరిగి వచ్చాయిగా— సిగ్గులేదు." బుడ్డి అక్కని వెక్కిరిస్తుంటే అనూరాధకి కళ్లు మండిపోయింది.

"ఏడిశావ్!" కప్పు పట్టలేక అందరూ వింటున్నారనే అక్కసుతో తమ్ముడి నెత్తిన మొట్టబోయింది.

"చేస్తే చేశాడులే! నువ్వు మొన్న క్లాసు ఎగ్గొట్టి రాజేష్ ఖన్నా సినిమాకి పదహారోసారి వెళ్లలే!"

"నే నేం వెళ్లలే! ప్రైవేటుక్లాసుకే వెళ్లా" అంటూ దొంగలా జారుకుంది అనూరాధ.

"తిక్క కుదిరింది." కళ్లెగరేశాడు బుడ్డి.

"ఒరే, మీ మామ్మ మాటలు విన్నావా మట్టి కొట్టుకు పోతావుగానీ వెళ్లు. వెళ్లి కథలు కాదు, చదువుకో. నోటు పుస్తకాలు కథలు రాస్తే అంటూ ఖరాబు చెయ్యకు."

తాతయ్య హుందాగా మనమడికి గీతోపదేశం చేస్తున్నంత శ్రద్ధగా చెప్పాడు.


సోమిదేవమ్మకి ఒళ్లంతా మంట లెక్కింది.

"ఒరే, బుడ్డీ, ఆయన మాటకేంగానీ ఆ రాసిన కథ ఏమిటో నా చెవిన వెయ్యి. బాగుందో లేదో చెపుతాను." తాపీగా కూర్చుంది నాయనమ్మ.

"అదిగో... నువ్వే వాడిని పాడు చేస్తున్నావు. ఇప్పుడు కథలూ కాకరకాయలూ అంటూ కబుర్లు చెపితే చదువు గుడ్డు పెడుతుందే."

"అట్టా ఎందుకనుకోవాలి! మన బుడ్డి ఎంత పెద్ద రచయిత అయిపోతాడో! పత్రికలకే రాస్తాడో! పాటలే రాస్తాడో! రేడియోలకే రాస్తాడో, లేక సినిమాలకే రాస్తాడో! వాడి భవిష్యత్తు మీరూ, నేమూ చూడొచ్చామా! నా బంగారు తండ్రి ఇంత చిన్నప్పటినుంచే కథ రాస్తే అని ముచ్చటగా కాగితం, కలం పట్టుకున్నాడు—అదే పదివేలు..."

నాయనమ్మ తన పార్టీయే అని గట్టిగా తెలుసు బుడ్డికి. అందుకే నిర్భయంగాకాలరెగరేస్తూ 'కథలు రాస్తున్నా' అంటూ తిరుగుతున్నాడు.



మలుపు తిరిగింది

ఫోటో — వై. ఎస్. కుమార్ (విజయవాడ)

"ఏమిటీ! సినిమాలకీ రాస్తాడూ! నువ్వూ రాస్తావు నెత్తి నేలకేసి."

"అదిగో... అలాగే అనవద్దని లక్షసార్లు చెప్పాను. రిటైరైనా నన్ను కాల్చుకు తినటం మానలే! పుట్టిన బుద్ధి ఎలా పోతుంది? నా ఖర్మ." నిట్టూర్చింది సోమిదేవమ్మ ముప్ఫై అయిదు సంవత్సరాల దాంపత్యంలో ఒక్కనాడూ సంతృప్తి ఎరగనట్లుగా.

"బాబూ, కథలు రాత్తున్నావా! నా కత రాయవూ." పనిమనిషి అప్పలనర్సు ఎంతో ఆశగా చూస్తూ బుడ్డిని అర్థించింది, గిన్నెలు కడిగి లోపలికి తెస్తూ.

"ఓ ... రాస్తాలే, అప్పమ్మా! తప్పకుండా రాస్తా." గర్వంగా తాతయ్య వైపు చూస్తూ గదిలోకి వెళ్లిపోయాడు బుడ్డి. సోమిదేవమ్మకి ఒక్కడే కొడుకు— శ్యామలరావు. రైల్వేలో పనిచేస్తూ ఉత్తర భారతంలో ఓ మూలగా ఉండి పిల్లలిద్దరినీ తల్లిదండ్రుల దగ్గర వదిలేశాడు. తాతయ్యా,నాయనమ్మల అతి గారాబంలో బుడ్డికి కథల పిచ్చీ, అనూకి సినిమాల పిచ్చీ ఎక్కువైంది. సోమిదేవమ్మ మనమరాలికి ఆడపిల్లలంటే ఎలా ఉండాలీ, ఎలా మాట్లాడాలీ అవకాశం వచ్చినప్పుడల్లా అర గంట ఉపన్యాసం దంచేస్తుంది.

ఇంక తాతయ్య... చదువుకునేటప్పుడు విద్యార్థి ఎలా ఉండాలీ. . . ఏయే నియమాలు పాటించాలీ... తన చిన్న తనంలో ఎంత కష్టపడి ఎన్ని మైళ్లు నడిచి వెళ్లి హైస్కూల్లో చదువుకున్నదీ కథలు కథలుగా చెపుతూఉంటాడు. బుడ్డికి తాతయ్య పిలక కదులుతూంటే దాన్ని చూడడం బలే సరదా. అన్నీ చెప్పి ముసలాయనకి అసలు వీడు వినేది నా మాటలేనా అనే సందేహం వచ్చి నిలదీసి అడుగుతాడు—

"నే నేం చెప్పానురా, బుడ్డీ" అని. బుడ్డికి గాభరా ఎక్కువై—

"ఆఁ... అంతా విన్నా, తాతయ్యా. అదే... కాలేజీలో చదువుతూ ప్రేమ లేఖ రాసి పళ్లూడగొట్టించుకుని... కా... కాదు... ఊడగొట్టించుకోబోయి... ఆఁ... అందుకే... మీ రలాంటి పనులు చేయకండీ అని, చేతులు కాల్చుకోవద్దని చెప్పావు... అంతేగా." భయంగానే ఏదేదో చెప్పేస్తాడు. ఎక్కడో ఉన్న సోమిదేవమ్మ పరిగెట్టుకు వస్తుంది. "ఆఁ... ప్రేమలేఖలే... రాయటమే..." అంటూ.

తాతయ్యకి అరికాలు మంట నెత్తికెక్కుతుంది. రెచ్చిపోతూ అంటాడు:

"అవునే ప్రేమలేఖలే... రాశాను. రాస్తాను. రాయబోతూన్నాను... ఏం? ఇప్పుడు చెప్పు... ఏం చేస్తావు? వదిలేసి పుట్టింటికి పోతావా! పో... మహారాజాలాగా పో..."

"అయ్యో... అయ్యో, నా ఖర్మ కాలిపోనూ! ఈ దిక్కుమాలిన మాటలన్నీ ఆ పసివెధవకి చెప్పి చేజేతులా పాడు చేసేస్తారా! మీ కేం... అన్నీ ఉడిగి కూర్చున్నారు. అయినా ప్రేమలేఖలు రాసి పళ్లూడగొట్టించుకునేందుకు "పళ్లంటూ" ఉంటేనా! ఖర్మ గాకపోతే మీ పెళ్లాన్ని ఎందు కయేదాన్ని... ఒరే... బుడ్డీ..." అంటూ వెతుక్కుంటుంది మనమడి కోసం.

ఇంకెక్కడి బుడ్డి! ఎప్పుడో పారిపోయి గోడుంబిళ్ల ఆటల్లో దూరేశాడు. ఇలాంటి వాతావరణంలో పెరిగి పెద్దవాడవుతూన్న బుడ్డిలో కథకుడు కావాలనే కోర్కె విపరీతంగా పెరిగిపోయింది. ఏ పుస్తకం తెరిచినా, ఏ సినిమా చూసినా ఓ కథ రాసేయాలనే ఆలోచన అతని మెదడులో చేరి ఉక్కిరి బిక్కిరి చేసేస్తూంది. ఈ బాధ భరించలేని బుడ్డి తెల్లకాగితాలని తెగ బరికి పారేస్తున్నాడు.

• • •

పరీక్షలు దగ్గర పడ్డాయి. తండ్రి దగ్గరనించి బాగా చదివి క్లాసు తెచ్చుకుంటే ట్రాన్సిస్టర్ ప్రజంటేషన్ పంపుతా అనే ఉత్తరం వచ్చింది.

బుడ్డీ, అనూరాధా పోటీలు పడి చదివేస్తున్నారు.

'ఫర్వాలేదు. నా మనమడిది నా రక్తం కదూ! బాధ్యత తెలుసుకుని అప్పుడు కథలూ కాకరకాయలూ అన్నా పరీక్షలకి కష్టపడి చదివేస్తున్నాడు' అనుకుని బోలెడంత గర్వపడిపోయాడు తాతయ్య.

"నా తల్లి అనూరాధకి నా పూజలూ, పునస్కారాలూ ఒంటబట్టాయి. రోజా స్నానం చేయగానే దేవుడిని వెతుక్కుంటూ వచ్చి దణ్ణం పెడుతుంది. ఎలాగైనా అది నా మనమరాలు." ఎంతో సంతృప్తి పడింది సోమిదేవమ్మ.

బుడ్డి గంటమంచి చాలా సీరియస్‌గా చదివేస్తున్నాడు.

"పోస్ట్" అన్న కేకకి బుడ్డీ, తాతయ్యా, అనూరాధా ఒకేసారి బయటకి పరుగెత్తుకొచ్చారు.

బరువుగా ఉన్న కవరు పడేసి వెళ్లిపోయాడు పోస్టుమేన్. తిరిగి వచ్చిన కథ తాలూకు కవరు చూసుకునేసరికి ఏడుపూ, సిగ్గూ, అభిమానం ఒక్కసారి ఉక్కిరి బిక్కిరి చేశాయి అనూరాధని. గిరున

తిరిగి వెళ్లి గదితలుపు ధాం మని వేసేసుకుంది.

"ఎవరిదిరా ఇదీ. . ." అంటూ కవరు అటూ ఇటూ తిప్పి చూశాడు తాతయ్య.

"నాది కాదు తాతయ్యా ఆక్కయ్యది. కథ తిరిగొచ్చింది"— బోలెడంత గర్వంగా చెప్పాడు బుడ్డి.

"నాది కాదు." గదిలోంచే గట్టిగా జవాబిచ్చింది అనూరాధ.

"మరెవరిదీ. . . మీదా! అయినా పదిహేను రోజులనుంచీ చూస్తున్నా మీ వరస 'పోస్టు' అనే మాట వినటం తడవు పనివాళ్లకంటేకూడా ఎక్కువగా పరిగెట్టుకొస్తున్నా రెందుకూ!" నిలదీసింది సోమిదేవమ్మ భర్తని.

తాతయ్య కాస్త గాభరా పడిపోయినా . . . అంతలోనే తమాయించుకుని, "ఆఁ . . . అదికాదే. . . మీ అన్నయ్య దగ్గరనించి. . . ఏద్రైనా ఉత్తరం. . ."

"మా అన్నయ్య దగ్గరనించి వచ్చే ఉత్తరానికి నే ఎదురుచూడాలి గాని మీ రెందుకూ! అదికాదు. ఏదో ఉంది. ఇదిగో చెపుతున్నా ముప్ఫై ఏళ్లపై బడ్డ సహవాసం మనది. నన్ను. . . మస్కా చెయ్యలేరు. . ."

ఇంతలో బుడ్డి ఫ్రెండ్ విజిల్ (సాంకేతికం) విని పరుగు తీశాడు బయటికి.

"ఒరే, బుడ్డీ ప్రభలో నీ కథ పడిందట . . . మన వానరసైన్యం తలో కాపీ కొనేందుకు బజారు పరుగెత్తేరు. రారా. కాపీలు మిగలవు మనకి".

గోపీ బుడ్డి చెయ్యి గుంజి లాక్కుపోతున్నాడు. బుడ్డి మెదడు పనిచెయ్యటం లేదు. . . ఏమిటీ నా . . . కథ. . . ప్రభలో. . . వచ్చిందా! ఎట్లా వచ్చిందీ? అరే . . . ఇదేం మిస్టరీ . . . యమగా ఉందే. . . అనుకుంటూనే పరుగు తీశాడు.

"వాయనమ్మోయ్. . . మన బుడ్డి కథ ప్రభలో పడింది. పడింది ప్రభలో" అంటూ పక్క ఇంట్లో అద్దెకున్న అలివేలు పరుగు పరుగున ప్రభ పట్టుకువస్తూ గడప తగిలి ధాంమని పడి అయినా లేచేసి మట్టి దులుపుకుంటూ వాయనమ్మ దగ్గరికి వచ్చింది.

ఇదిగో. . . ఈ కథే మన బుడ్డిది . . . మామ్మా. . . కథ పే. . .రే. . . "గుత్తివంకాయకూర"; రచన బుడ్డి. రొప్పుతూ చెప్పేసింది బుడ్డి ప్రాణ స్నేహితురాలు అలివేలు.

"మన బుడ్డిగాడి కథే ప్రభలో పడిందీ. . . నా నాయనే. నా బంగారే. నే చెప్పలేదండీ. వాడో బంగారుతండ్రి, పెద్ద కవి అయిపోతాడనీ, నాకు తెలుసు. అసలూ నే నేనాడో మొక్కుకున్నా వాడి కథే గనక పడితే ఆ ఏడుకొండలవాడి దర్శనం చేయించి డబ్బీలో వెయ్యిన్నూట పదహార్లు వేస్తానని. . . నాయనకి ఇంటికి రాగానే దిష్టి తీసేయాలి."


సోమిదేవమ్మ ఏదేదో చెప్పేస్తోంది. ఆనందం పట్టలేక ఇటునించి అటూ అటునించి ఇటూ తిరిగేస్తోంది. అప్పలమ్మ వరండా ఊడుస్తూ అలాగే నిలిచిపోయింది. "నా కథే రాత్తాన్నాడు బుడ్డిబాబు అదే అయింటదో. అలివేలమ్మా ఆ కతేంటో కూత్తిసీతుకు. ఇంటా. . ." అంటూ నడ్డిన చెయ్యి పెట్టుకుని ముసి ముసి నవ్వులు నవ్వేస్తోంది అప్పల వర్ను.

"ఏమిటీ! కథ ప్రభలో పడిందీ! ఆ. . . ఆ కథ పడుతుందని తెలుసు. నాకు. . . ఏదీ ఆ ప్రభ ఇలా తే. . ." ఆతురతగా లేచాడు తాతయ్య.

సోమిదేవమ్మ భర్తమీద కయ్. . . మంటూ లేచింది.

"ఆహా. . . వాడు కథలు రాస్తూంటే నేమో, నెత్తిన నీళ్ళు కుమ్మరించినట్లు మాట్లాడే తీరా ఇప్పుడు ఏదీ కథ అంటూ చదవటానికి ముందు తయారవుతున్నారూ. ఒసే అలివేలూ ఇవ్వకే

# మార్గదర్శులు




## ఏడడుగు లెత్తు...

మొదటిసారి ఏడడుగుల ఎత్తు ఎగిరినవాడు (హైజంప్) ఛార్లెస్ డ్యూమాస్— 1956 జూన్ 29న లాస్ ఏంజిల్సులో.

1941 లోనే 6 అడుగుల 11 అంగుళాలు ఎగరడం జరిగింది. కాని తరవాత 15 ఏళ్ళ పట్టింది మిగత అంగుళం దాటడానికి. డ్యూమాస్ 19 ఏళ్ల నీగ్రో.

తన ట్రాక్‌సూట్ విడవకుండానే 6 అడుగుల 7½ అంగుళాలు ఎగిరాడు. తర్వాత బారును 7 అడుగుల 0½ అంగుళాలకు పైకెత్తారు.

34 వేల మంది ప్రేక్షకులు చూస్తుండగా తన ట్రాక్ సూట్ వదలివేసి, కంగారూ చర్మం జోళ్లతో ఎగిరేసరికి బారు కిందపడింది. తిరిగి మరొకమారు ఎగిరి అటువేపు కాలు మడిచి దుమికాడు. ప్రేక్షకులంతా జయజయధ్వానాలు చేశారు.

అసలు మీ తాతయ్య చదవడానికి వీల్లేదు. మాట్లాడకుండా కూర్చోండి."

"మాట్లాడరా నా క్కోపం వస్తుంది. ఒసే అలివేలూ నే చదువుతా ఆ ప్రభ ఇలాతే. ఆ చేత్తో చెవ్వారం జోడుకూడా ఇలాతే. . ." భర్తవైపు గర్వంగా చూస్తూ ప్రభ అందుకుంటూండగానే తాతయ్య అమాంతం వచ్చి ప్రభ లాగేసుకున్నాడు. నిటారుగా నిల్చుని కథ పేరు పదేపదే చదివేస్తూంటే సోమిదేవమ్మకి అరికాలిమంట నెత్తికెక్కింది. విసురుగా ప్రభ లాగేసుకుంది. తాతయ్య కళ్లెర్రజేసినా భయపడలేదు సోమిదేవమ్మ. ఆ ఇద్దరి తగూ తీర్చే ఆలోచన చేసి అలివేలు అంది.

"నే పైకి చదివేస్తా ఇద్దరూ ఒకేసారి వినండి"_ ఇద్దరి ముఖాలూ ఒక్కసారి చూసి ప్రభలో కథ చదవడం మొదలెట్టింది అలివేలు.

**కథ వ్రాయాలంటే అబ్బాయి, అమ్మాయి ప్రేమలో పడనక్కరలేదు. గుత్తి వంకాయ, అప్పడాల కర్ర, నానమ్మ, తాతయ్య-అన్న కథా వస్తువులే ఎన్నిక చేయగలిగితే, నిత్య జీవితంలో నుండే మన్నికైన కథా వస్తువులు లభ్యమవుతాయి.**

"తాతయ్య ఒకరోజు లేత వంకాయలు తెచ్చి గుత్తివంకాయ కూర వండమన్నాడు. సరిగ్గా ఆ పూటేగా తాతయ్యకి కడుపు నెప్పి వచ్చి అన్నం మానేశాడు. మరురోజు నేను గుత్తి వంకాయకూర తినలేదు గనక ఆ ఖరీదు ఇస్తావా లేదా అంటూ పేచీ పెట్టాడు అప్పుడు నాయనమ్మ..."

కథ చదవటం ఆపి అలివేలు ఆ ఇద్దరి వైపూ పరీక్షగా చూసి తిరిగి పత్రిక లోకి దృష్టి మళ్లించింది. ఇంతలో బుడ్డి నలుగురు స్నేహితులు వెంటరాగా తెలుగు సినిమాలో హీరోలాగా పోజుపెట్టి బుజాలు బిగపట్టి చేతిలో ప్రభ అందరికీ చూపిస్తూ హుందాగా అడుగులు వేస్తూ అలా అలా నడిచివస్తూ అలివేలు తిరిగి కథ చదవబోతూంటే, 'స్టాప్' అన్నాడు.

గది ఊడ్చి చెత్త పారబోయబోతూన్న అప్పలమ్మతో సహా బొమ్మల్లాగా ఆగిపోయారు.

"తాతయ్యా! నాకు "కథలు" రాయటం చేతకాదన్నావు కదూ!

ఇప్పుడు చెప్పు! కథ ప్రభలో ఎలా పడింది! కదలకుండా కళ్లతోనే చెప్పు." విలన్‌లాగా పోజు పెట్టి అడిగాడు బుడ్డి.

తాతయ్యకి కోపం వచ్చేస్తోంది. కళ్లతోనే వెతుకుతున్నాడు చింత బరికె దగ్గరలో ఉన్నదా అని. ఆ రహస్యం బుడ్డి పసికట్టేశాడు. గాభరా పడిపోయి తేరుకుని నవ్వేస్తూ.

ఆ. . . లైన్. . . అనటం తడవు మెడవరం పట్టేసినట్లయిన తాతయ్య ఒక్కసారి ఇటూ అటూ తల విసిరి సరి చేసుకున్నాడు. సోమిదేవమ్మ కాళ్లకి ప్రభ సహా నమస్కరిస్తున్న మనవడి తల నిమురుతూ ఆప్యాయంగా దగ్గరికి తీసుకుని ఆశీస్సులు కురిపించేస్తూ అక్కున చేర్చుకుంది. సోమిదేవమ్మకి ఆనందంతో గంతు లెయ్యాలనిపిస్తోంది. తను ఓ రచయిత నాయనమ్మ అయిపోయిందనే గర్వం అంతా ముఖంలోకి వచ్చేసింది. అలివేలు విచిత్రంగా చూస్తూ బుడ్డి నెత్తిన ఓ మొట్టికాయ ఇచ్చి, "ఇవే నా కంగ్రాట్యులేషన్సు" అంది.

"బుడ్డిబాబూ! నా కతేనా రాచింది" అప్పలమ్మ బుడ్డిబాబుని బతిమిలాడుతోంది చెప్పమని.

తాతయ్య విసురుగా వచ్చి సోమిదేవమ్మ అక్కున చేరిన బుడ్డి చేతిలోంచి ప్రభ లాగేసుకుని అమాయగా చూస్తూ,

"ఏరా! ఈ కథ నువ్వు రాశావా! నిజం చెప్పు"_ గద్దించి అడిగాడు.

"ఆ. . . అవును. . . అందులో నా. . . పేరేగా ఉంది. . ."

తడబడిపోయాడు బుడ్డి. తాతయ్య విసురుగా వచ్చి మనవడి చెవి పట్టుకునే సరికి సోమిదేవమ్మ విజయవాడ కనకదుర్గ అయింది.

"ఏమిటీ పసివెధవని దబాయిస్తారూ కథ రాశాడు. ఇంకా రాస్తాడు. మీ కెందుకూ అంత కడుపుమంట. నా బంగారుబుడ్డి పదిహేనేళ్లకే కథలు రాశాడంటే ముందు ముందు ఎంత పెద్ద రైటరయిపోతాడో! ఇదంతా ఆ కళ్యాణ చక్రవర్తి దయ."

కళ్లు మూసుకుని భక్తితో నమస్కరించింది సోమిదేవమ్మ.

"ఒసేవ్. . . ఈ వెధవ నీకు మస్కా వేస్తున్నాడే. ఆ కథ వాడు రాయలేదు. లేదంటే లేదు"_ గొంతు చించుకుని అరుస్తున్నాడు తాతయ్య.

"కళ్లకి మసగొస్తే ఆ చత్వారం జోడెట్టుకుని ఆ పేరు మరోసారి చదువుకోండి. మన ఇంటినంబరు. బుడ్డి పేరు. ఒరే బుడ్డీ పొరపాటు చేశావురా! ఆ కథతోబాటు నీ ఫొటోకూడా ప్రభ వారికి పంపిఉంటే ఆ కథ పక్కన ఎంచక్కా నీ ఫొటోకూడా వేసేసేవారు. ఈ ముసలాయన నోరు మూసుకునే పని."

"ఇదిగో! ముసలాయనా గిసలాయనా అన్నావంటే పళ్లూడగొడతా! వాడా కథ రాయలేదు. లేదంటే లేదు."

"అంతలా గొంతు చించుకుంటున్నారు! పోనీ. . . వాడు రాయలేదు. సరే మరి మీరు రాశారా!" నిలదీసింది సోమిదేవమ్మ.

భార్య నిలదీసేసరికి తాతయ్య కాళ్ళు వణుకు ప్రారంభమై ఒళ్లంతా చెమట పట్టేసింది. జవాబు సమయానికి తోచక తికమక పడిపోయాడు. సోమిదేవమ్మ విజయగర్వంతో మనవడివైపు తిరిగింది.

"ఆ కథ కాస్త చదవరా నాయనా! ఏదైనా తీపి పిండివంట చేసి పెడతాను. నీవు ఒక్కడివే కాదు నీ స్నేహితులని కూడా తీసుకురా!" ఆ చదువు."

అలివేలు ఈ హడావుడేం పట్టించుకోకుండా కథ పూర్తిగా చదివేసి పగలబడి నవ్వటం మొదలెట్టింది.

"కథ చదవకముందే అలా నవ్వుతావేమే"_ కోప్పడింది సోమిదేవి.

"నాయనమ్మా ఈ బుడ్డిగాడు రాసింది ఎవరి కథో తెలుసా! నీ కథ. ప్రతి రోజూ నీవూ తాతయ్యా పోట్లాడేదంతా ఇందులో రాసేశాడు. ఇందులో సస్పెన్సు. . . రొమాన్సు. . . ఇంకా ఇంకా చాలా ఉంది. అచ్చం మన తెలుగు సినిమాలా ఉంది. ఆడవిలన్‌కూడా ఉంది నానమ్మా. . ." ఆపకుండా చెపుతూ ఉంది అలివేలు.

"ఆగవే! అయినా బుడ్డిగా మన ఇంట్లో విషయాలన్నీ కథలందూ రాసి పత్రికల కెక్కిస్తారుటరా! ఓరి వెధవా! మగాళ్లంతా ఎక్కడ చచ్చారన ఆడవిలన్‌ని పెడుతూ కథ రాయటానికీ. . . ఇప్పటికే జానెడు గుడ్డ అన్నా లేకుండా సినిమాల్లో సిగ్గు సెరం లేకుండా గెంతుతూన్నారు. ఇంక తుపాకీలు పట్టుకు యుద్ధాలుకూడా చేయిస్తారా! ఏరా మాట్లాడవేం. . . నీ కేం పోయేకాలం ఇట్టా రాయటానికి!"

"మామ్మా ఈ కథలో విలన్‌ని నువ్వే. . . తాతయ్యని పచ్చడిబండతో కొట్టటానికి వస్తావుట"_ అలివేలు మరో కొత్త సంగతి చెప్పింది.

"వెధవా!. . ."అంటూ అక్కడే ఉన్న వంకికర్ర అందుకుంది సోమిదేవమ్మ.

"నే నలా రాయలేదు నానమ్మా! ప్రేమకథ రాశాను. ఓ అందమైన అమ్మాయీ ఓ కాలేజీ అబ్బాయీ, ప్రేమించుకుని బోలెడన్ని కష్టాలు పడి కడివెడు కన్నీళ్లు కార్చి చివరి కెలాగో పెళ్లి చేసుకోవటం ఇదీ రాసింది. . ." తప్పించుకోవటానికి మార్గం వెతుక్కుంటూ అన్నాడు బుడ్డి. బట్టల పైకి ఎక్కి కూర్చుని.

"అయితే ఈ కథ ఎవరు రాసినట్లు!"

"నే. . . నేను నాయనమ్మా! నేనే రాసి ప్రభకి పంపాను. నా పేరు అచ్చిరాలేదని బుడ్డి పేరు పెట్టాను అంతే" అంటూ వచ్చింది అనురాధ.

"నీ కేం పోయేకాలమే! ఇట్లాంటి కథలు ఆడవాళ్లు రాస్తారటే. ఓ నీ ముఖం పాడవా!"

అనూరాధ అదేం వినిపించుకో లేదు. సోమిదేవమ్మ చెవి మెలేస్తున్నా భరించేస్తూ "ఈ కథకి పారితోషికం వచ్చినప్పుడు నేనే బుడ్డి పేరున సంతకం పెట్టి తీసుకుంటా! అంతే. . ." ఒక వైపు చెవి నెప్పి పెట్టుతూన్నా భరిస్తూ అంది.

"అదేం కుదరదు" ఒకేసారి తాతయ్యా మనవడూ గట్టిగా అనేశారు.

"ఏం ఎందుకు కుదరదూ! కథ మీరెవ్వరూ రాయలేరు. నేనే రాశాను నానమ్మ చేతి మొట్టికాయలు నేనే తింటాను. ఆ డబ్బూ నేనే తీసుకుంటాను."

"అలా వీల్లేదంటే వీల్లేదు" తాతయ్య గొంతు ఖంగుమంది.

"ఇంతకీ ఈ కథ ఎవరు రాశారూ. . . నన్నే బ్రహ్మరాక్షసిలా ఎవరు వర్ణించారూ అని మర్యాదగా అడిగితే చెప్పట ల్లేదు కదూ! ఉండండి చెప్తా! నన్నే రాక్షసిలా వర్ణిస్తారా!" అంటూ అక్కడే ఉన్న అప్పలమ్మ చేతిలోని చీపురు అందుకుంది.

"బాబోయ్. నే రాయలేదీ కథ. . . నే రాయలేదు"_ఏక కంఠంతో అనేశారు బుడ్డి, అనూరాధా!

అపరకాళికాదేవిలా వస్తూన్న భార్య వైపు కన్నార్పకుండా చూస్తూ నిలిచి పోయాడు తాతయ్య.

"నానమ్మోయ్. . . దొంగ దొరికాడు. ఇదిగో తాతయ్య ప్రతి రోజూ రామకోటి రాస్తున్నా అంటూ సగం సగం రాసిన కథలు. అన్నింట్లోనూ నువ్వే హీరో హీరోయిన్ని"_ అలివేలు రామకోటి కాయితాలు పట్టుకొచ్చింది అక్కడికి.

"ఆ. . ." అంటూన్న సోమిదేవమ్మ

చెవిలోని చీపురుకట్ట జారి క్రింద పడిపోయింది.

తల గోక్కుంటూ పిలక సరిచేసుకుంటూన్న తాతయ్య ముఖంలో చిరుసిగ్గు తొంగి చూసింది. ఇదంతా చూస్తూన్న బుడ్డికి బోలెడంత సంతోషం వచ్చేసింది.

"అయ్యో నా రాతా! అరవై ఏళ్ళొచ్చిన తరవాత చదువుకోక మన్నుకొట్టుకుంటాడా అన్నట్లు మీ రిప్పుడు కథలురాయటం ప్రారంభించారా! సిగ్గు సిగ్గు!" ఆశ్చర్యంనించి తేరుకుని సోమిదేవమ్మ బుడ్డి "స్టాప్" అంటూ గదిలోకి పరు గెత్తాడు. కెమెరా తెచ్చి బొమ్మల్లా నిల్చిపోయిన వాళ్ళనందరినీ ఫొటో తీయబోతూంటే పనిమనిషి—

"బుడ్డిబాబూ. . . నా క్కూడా ఓ ఫొటో" అంటూండగానే కెమెరా క్లిక్‌మంది.

బుడ్డి స్నేహబృందం రచయిత అయిపోయిన బుడ్డిని అభినందించి ఓ పెద్ద పూలదండతో సహా వచ్చారు.

"రచయిత బుడ్డికీ జై. . ." అంటూ బుడ్డి వాళ్ళ చేతుల్లోని పూలదండ అందుకుని "మిత్రులారా గుత్తివంకాయకూర కథారచయిత శ్రీ బుడ్డిబాబు తాతయ్య శ్రీనివాసరావు. ఈ శుభ సమయంలో తాతయ్యని ఈ పూలమాలతో సత్కరించి ఆశీస్సులు అందుకుందాం రండర్రా అంటూ తాతగారికి నమస్కరిస్తూంటే బుడ్డి మిత్ర బృందం నోరు తెరిచి పళ్ళు బైట పెట్టి యాంత్రికంగా తాతయ్యకి నమస్కరించడానికి క్యూలో నిల్చారు.


"జీవితంలో బాగా పైపైకి పెద్ద పెద్ద చదువులూ పదవులూ చేపట్టాల్రా అంటూ ఆశీస్సులు కురిపించాడు తాతయ్య.

"వూ. . . మా కవే కాదు! నీకులా ఏ నాటికైనా మేం అందరం రచయితలం కావాలి. బోలెడన్ని కథలు రాయాలి. అన్నీ ఆంధ్రప్రభలో పడాలి!" ప్రభ కాపీల మా వానరసైన్యం కొనేయాలి. . . అని ఆశీర్వదించు తాతయ్యా"—బుడ్డి ముద్దు ముద్దుగా అన్నాడు.

"ఇష్టకామ్యార్థ సిద్ధిరస్తు...ముందు మన బుడ్డిగాడి కథ పడిందిగా ఇంక మీరు ప్రయత్నించండి" అనటం తడవుగా అందరూ "తాతయ్యకీ జై"

ఆ ఇల్లు పిల్లల అరుపులతో ప్రతిధ్వనిస్తూంటే సోమిదేవమ్మ వంట ఇంట్లోకి పరుగు తీసింది. "పసివెధవల నోరు తియ్యబడేయాలి" అనుకుంటూ.

"నా కథకూడా ఇలాగే ఏ నాడికైనా ప్రభలో పడకపోతూందా" అని ఆశగా ఎదురు చూస్తూంది అనూరాధ. ★



# విశాఖలో విఠల మందిరం

విశాఖపట్టణం చరిత్రలో విరోధికృత్ సంవత్సరం చిరస్మరణీయంగా నిలిచిపోతుంది.

ఆ ఏడాది విశాఖపట్టణంలో రుక్మిణీ సహితుడైన పాండురంగ విఠలాలయం నిర్మితమైంది. అదే సంవత్సరం 14 రోజులపాటు సాగిన యుద్ధంలో పాకిస్తాన్ జలాంతర్గామి ఘాజీ సముద్ర తీరాన విజయం చేసి ఉన్న విఠలునికి కేవలం కొన్ని వందల గజాల దూరంలో మన యుద్ధనౌకల దెబ్బలకు గురి అయి పేలిపోయింది.

ఈ రెండు సంఘటనలకూ భక్తుల హృదయాలలో అవినాభావ సంబంధం ఏర్పడిందంటే ఆశ్చర్యం లేదేమో?

విశాఖపట్టణంలో పాండురంగవిఠల సన్నిధి ఏర్పడడానికి కారకులు సద్గురు కేశవదాస్‌జీ—

బెంగుళూరులోని దాసాశ్రమ అంతర్జాతీయ కేంద్ర సంస్థాపకులు, అధ్యక్షులు అయిన స్వామి కేశవదాస్‌జీ ప్రజలలో సమైక్యభావం పెంపొందడం అన్నిటికన్నా ముఖ్యమైనదని, భక్తితో ఏకతను పెంపొందించడం సాధ్యమని, నామ సంకీర్తనం ఒక్కటే భక్తి పెంపొందడానికి సాధనమని విశ్వసిస్తారు. భజనల ద్వారా, భగవన్నామ సంకీర్తనం ద్వారా దానినే ప్రపంచమంతటా బోధిస్తున్నారు.

కేశవదాస్‌జీ తొలుత 1969 డిసెంబరులో విశాఖపట్టణం వచ్చారు. కీర్తనలతోకూడిన వారి వేదాంత బోధలు ప్రజల హృదయాలను స్పందింపజేశాయి.

ఒకనాడు విశాఖ సముద్రతీరాన సముద్రానికి అభిముఖంగా నిలిచి ఉన్న పాండురంగవిఠలుని ప్రసన్నమూర్తి స్వామికి దృగ్గోచరమైందని చెపుతారు. ఆ కలను నిజం చేయడానికి పలువురు నడుము కట్టారు.

సముద్రతీరాన రామకృష్ణ మిషన్ సమీపంగా ఆనంద గజపతి రోడ్డున 1,800 చ. గజాల స్థలాన్ని జయపూరు రాజమాత పట్టమణిదేవి ఆలయ నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు. పాండురంగని విగ్రహానికి కంచర్లవారు, రుక్మిణీదేవి విగ్రహానికి రామారావుగారు, గర్భగుడి నిర్మాణానికి రత్నంగారు, ఆలయానికి వలసిన చెక్కుడురాయి విశాఖపట్టణానికి అరవై మైళ్లలో ఉన్న పెడసానరాయి నారాయణమూర్తిగారు ఇచ్చారు.

ఆరున్నర అడుగుల ఎత్తు ఉన్న విఠల విగ్రహాన్ని మైసూరులోని శిల్పి మలిచారు. 15 అడుగుల ఎత్తైన గర్భగుడి నిర్మించిన ఇంజనీరు బంగారుచెట్టిగారు.

1971 అక్టోబరు 29 న విగ్రహ ప్రతిష్ఠాపన జరిగింది. శ్రీ పి. వి. జి. రాజుగారు ఈ ఉత్సవం జరిపారు.

భక్తులు ఎవరైనా పండరిలో వలెనే గర్భగుడిలో ప్రవేశించి రుక్మిణీవిఠలుల పాదాలు స్పృశించడానికి అవకాశం ఉండడం విశేషం.

భవిష్యత్తులో విశాఖపట్టణం దక్షిణ పండరిగా రూపొందుతుందని భక్తుల ఆశ. ఆలయంగా మాత్రమేకాక ఈ నిర్మాణాన్ని అంతర్జాతీయ ధ్యానమందిరంగా రూపొందించాలని నిర్వాహకుల ఆశయం.

'ఓం సమచరణ సరోజం
సాంద్ర నీలాంబుదాభం
జఘన నిహితపాణిం
మండనం మండనానాం
తరుణ తులసిమాలాకంధరం
కంజనేత్రం సదయ ధవళహాసం
విఠ్ఠలం చింతయామి.' *